



EVENING EDITION

నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

4 PM

www.suryaa.com

శనివారం

03-05-2025

పేజీలు: 02


## ఐపీఎల్‌లో నేడు

ఆర్సీబీ vs చెన్నై

బెంగళూరు,

రాత్రి:7.30



స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్‌లో..

## ఐపీఎల్ పాయింట్ల పట్టిక

| టీమ్ | మ్యాచ్‌లు | విన్ | లాస్ | పాయింట్స్ |
|---|---|---|---|---|
| ముంబై | 11 | 7 | 4 | 14 |
| ఆర్సీబీ | 10 | 7 | 3 | 14 |
| పంజాబ్ | 10 | 6 | 3 | 13 |
| గుజరాత్ | 9 | 6 | 3 | 12 |
| ఢిల్లీ | 10 | 6 | 4 | 12 |
| లక్నో | 10 | 5 | 5 | 10 |
| కోల్‌కతా | 9 | 4 | 5 | 9 |
| రాజస్తాన్ | 11 | 3 | 8 | 6 |
| సన్‌రైజర్స్ | 9 | 3 | 6 | 6 |
| చెన్నై | 10 | 2 | 8 | 4 |



ఆరెంజ్ క్యాప్ 504 ఐపీఎల్ అత్యధిక రన్స్



పర్పుల్ క్యాప్ 19 ఐపీఎల్ అత్యధిక వికెట్స్

# ఎన్‌ఎల్‌ఎం పథకం కింద..
# రూ.కోటి వరకు లోన్

సమాజంలో ఉన్న పేద, మధ్యతరగతి వారు అలానే మహిళలు, యువతులు, నిరుద్యోగ యువతను ఆదుకోవడానికి ప్రభుత్వాలు అనేక పథకాలు తీసుకువస్తున్నాయి. వీటిల్లో కొన్ని స్కీముల్లో అయితే భారీగా నగదును ఇచ్చి.. ఆపై డిస్కౌంట్ కూడా ఇస్తుంటాయి ప్రభుత్వాలు. అయితే ఆయా పథకాల గురించి సరైన ప్రచారం లేక, కచ్చితమైన సమాచారం తెలియక చాలా మంది వాటిని ఉపయోగించుకోలేక నష్టపోతున్నారు. అలాంటి ఓ పథకం గురించి ఇప్పుడు మనం చెప్పుకోబోతున్నాం. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ పథకం కింద ప్రభుత్వం అర్హులైన వారికి రూ.కోటి వరకు లోన్ ఇస్తుంది. అంతేకాక 50 శాతం రాయితీ కూడా అందిస్తుంది. అయితే చాలా మందికి ఈ పథకం గురించి పూర్తిగా తెలియదు. ఇంతకు ఈ పథకం ఏంటిది.. ఎవరు అర్హులు.. ఎలా అప్లై చేసుకోవాలి అనే వివరాలు.. జీవాల పెంపకం కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా రుణాలను అందిస్తోంది. ఎందుకంటే.. దేశంలో రోజు రోజుకు మాంసం వినియోగం పెరుగుతోంది. అయితే డిమాండ్‌కు సరిపడా మాంసం




ఉత్పత్తి లేదు. దాంతో మాంసం ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం జీవాలపెంపు కోసం రుణాలు మంజూరు చేస్తుంది. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ (ఎన్‌ఎల్‌ఎం) పథకం కింద కేంద్ర ప్రభుత్వం.. సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేస్తోంది. దీని ద్వారా గొర్రెలు, మేకలు, పొట్టేళ్లు, నాటుకోళ్లు, పందులు, పుంజుల పెంపకంతో పాటుగా పశుగ్రాసం, దాన పరిశ్రమలను ప్రోత్సహించేందుకు 2021-22లో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించారు. అయితే ఈ స్కీమ్ గురించి చాలామందికి పెద్దగా తెలియదు.. పైగా సరైన అవగాహన లేకపోవడంతో రుణాలు తీసుకోవడానికి ఎవరూ ముందుకు రావడం లేదు.దాంతో ఎంతో ప్రయోజనం కలిగి ఉన్న పథకం నిరూపయోగం అవుతోంది.యూనిట్ కు 50 శాతం సబ్సిడీఎన్‌ఎల్‌ఎం పథకం కింద.. అర్హులైన వారికి రూ.15 లక్షల నుంచి రూ. కోటి వరకు రుణాలు ఇస్తున్నారు అధికారులు. సెలెక్ట్ చేసుకున్న యూనిట్ ఆధారంగా ఈ రుణం మొత్తంలో సుమారు 50 శాతం సబ్సిడీ లభిస్తోంది. ఆసక్తి కలిగిన లబ్ధిదారులు www.nlm.udyamimtra.in వెబ్ సైట్ ద్వారా అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుదారుడి ఫొటో, అడ్రస్, ఆధార్ కార్డు, బ్యాంకు స్టేట్మెంట్ అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఎలాంటి ఫీజు చెల్లించనవసరం లేదు. చాలా కాలంగా ఈ పథకం నిరూపయోగంగా ఉండటంతో.. తాజాగా అధికారులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్‌ఎల్‌ఎం స్కీంపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఓ అధికారి మాట్లాడుతూ.. పశుసంతతిపై మార్కెట్లో దుష్ప్రచారం పెరిగిపోవడం వల్ల లబ్ధిదారులు ఆశించిన స్థాయిలో ఈ పథకం మీద ఆసక్తి చూపడం లేదు. దీనిపై విస్తృతంగా ప్రచారం చేసి చైతన్య పరుస్తున్నాం. ప్రతి యూనిట్ మీద అభ్యర్థులకు 50 శాతం సబ్సిడీ లభిస్తుంది. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ స్కీంని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## హైడ్రా పోలీస్ స్టేషన్..
## మే 8న ప్రారంభం

హైదరాబాద్ నగరంలో ఈ మధ్య కాలంలో భారీగా క్రేజ్ తెచ్చుకున్న ప్రాజెక్ట్ ఏదైనా ఉందా అంటే అది హైడ్రానే. హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ(హైడ్రా)కు ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. భాగ్యనగరంలో హైడ్రాకు వస్తున్న గుర్తింపును దృష్టిలో ఉంచుకుని.. దాన్ని ఇతర జిల్లాలకు కూడా విస్తరించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయిన సంగతి తెలిసిందే. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత, చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుంది హైడ్రా. ఈ నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం హైడ్రా విభాగానికి మరిన్ని అధికారాలు అప్పగించింది. కొన్ని రోజుల క్రితం హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించినట్లుగా.. త్వరలోనే నగరంలో ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. దీనిలో భాగంగా.. ఈ నెల 8 (మే 8వ) తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి రేవంత్ సర్కార్ గతంలోనే ఉత్తర్వులు జారీ చేసింది. బుద్ధభవన్‌లోని బీ-బ్లాక్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. అలానే హైడ్రాకి విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం రేవంత్ సర్కార్ ఇప్పటికే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. హైడ్రా ఏర్పాటుపై ప్రశ్నలు రావడంతో.. సర్కార్ జీహెచ్ఎంసీ చట్టం 1955ను సవరించింది. నగరంలోని జలాశయాలు, ఇతర ఆస్తులను కాపాడేందుకు అధికారిని లేదా సంస్థను ఏర్పాటు చేసే అధికారాన్ని ప్రభుత్వానికి కట్టబెడుతూ.. జీహెచ్ఎంసీ చట్టంలో కొత్తగా 374 బి సెక్షన్‌ను చేర్చింది. ఇక త్వరలో ప్రారంభం కానున్న హైడ్రా పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓగా ఏసీపీ స్థాయి అధికారి ఉండనున్నట్లు సమాచారం. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతం అంతా హైడ్రా పోలీసు స్టేషన్ పరిధిలోనికి రానున్నట్లు తెలుస్తుంది. ఓఆర్ఆర్ లోపల ఎక్కడ ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జా అయినా.. ఇకపై హైడ్రా పోలీసు స్టేషన్‌లోనే కేసులు నమోదు చేయనున్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ రాకతో.. ఇకపై నగరంలో.. చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూముల వ్యవహారంలో జరిగే అక్రమ ఆక్రమణలపై స్థానికులు, అధికారులు నేరుగా హైడ్రా పోలీస్ స్టేషన్‌లోనే ఫిర్యాదు చేయవచ్చు. ఇప్పటివరకు సాధారణ పోలీస్ స్టేషన్లలో నమోదైన భూకబ్జా కేసులపై హైడ్రా దాడులు జరుపుతూ వస్తోంది. అయితే త్వరలోనే ఈ కేసులు సాధారణ పోలీసు స్టేషన్ల నుంచి హైడ్రా స్టేషన్‌కు బదిలీ అయ్యే అవకాశం ఉంది. హైడ్రా పోలీసు స్టేషన్ వల్ల ఈ కేసులు తర్వగా పరిష్కారం అయ్యే అవకాశం కూడా ఉంది అంటున్నారు.



## తన అందాలతో బుల్లి డ్రెస్ లో మెరిపిస్తున్న దిశా పటాని


గ్లామర్ క్వీన్ దిశా పటానీ అందాలు చూస్తే చూపు తిప్పుకోవడం కష్టమే. అంతలా ఈ బ్యూటీ తన గ్లామర్‌తో మాయ చేస్తుంటుంది. తాజాగా ఈ అందాల తార సిల్వర్ కలర్ డ్రెస్‌లో తన అందంతో నెట్టింట సందడి చేస్తుంది. ఇక ఈ ఫొటోస్ చూసిన వారందరూ అచ్చం అప్సరే అంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరి ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఆఫొటోస్ చూసేయండి.లోఫర్ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ముద్దుగుమ్మ దిశా పటానీ. ఈ సినిమాలో తన గ్లామర్‌తో మంచి ఫేమ్ సంపాదించుకుంది ఈ చిన్నది కానీ, అనుకున్న రేంజ్‌లో అంతగా ఆఫర్స్ అందుకోలేకపోయింది. కానీ బాలీవుడ్‌లో మాత్రం ఈ అమ్మడు వరస ఆఫర్స్ అందుకుంటుంది.ఇక ఇటీవల పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కల్కి మూవీలో కనిపించి మరోసారి తెలుగు అభిమానుల మనసు దోచుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ గ్లామర్ బ్యూటీ తన అంద చందాలతో మెస్మరైజ్ చేస్తూనే ఉంటుంది.

## 10 కి.మీ. ఛేజ్ చేసి..
## ఆర్టీసీ బస్ డ్రైవర్‌ను నిలదీసిన మహిళ

తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు తర్వాత ఆర్టీసీ బస్సుల్లో గొడవలు ఎక్కువయ్యాయి. టిక్కెట్టు డబ్బులు ఇవ్వలేదని, తను ఆపుకున్న సీట్లో ఇంకెవరో కూర్చొన్నారని, బస్సు ఆపలేదని, చేయి తాకిందని, కాలు తాకిందని, తోసుకుంటూ వెళ్లారని తరచుగా ఇలాంటి గొడవలు కనిపిస్తుంటాయి. బస్టాప్‌లలో డ్రైవర్లు బస్సులు ఆపకుండా వెళుతున్న ఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో ఇలాంటి ఘటనే జరిగింది. బస్సు ఎక్కబోతూ తాను కింద పడినా, బస్సు ఆపకుండా వెళ్లాడంటూ ఓ మహిళ.. బస్సు డ్రైవర్, కండక్టర్‌తో వాగ్వాదానికి దిగారు. ఏకంగా 10 కిలోమీటర్లు దూరం బస్సును ఛేజ్ చేసి, అడ్డగించి కండక్టర్, డ్రైవర్‌ను నిలదీశారు. ఉప్పల్ ఎక్స్ రోడ్డు వద్ద ఆ మహిళ ప్రతి రోజూ బస్సు ఎక్కుతున్నారట. ఎప్పటిలాగే ఈ రోజు కూడా తన పిల్లలతో కలిసి బస్సు ఎక్కేందుకు వచ్చారు. అయితే, తాను బస్సు ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగానే.. డ్రైవర్ బస్సును ముందుకు తీసుకెళ్లారని, తన పిల్లలు కిందే ఉన్నారని ఆ మహిళ ఆరోపించారు. దీంతో తాను పిల్లల కోసం తిరిగి కిందకు దిగేందుకు ప్రయత్నిస్తుండగా.. బస్సు ముందుకు కదలడంతో పడిపోయానని ఆమె చెప్పారు. బస్సు డ్రైవర్ మాత్రం తాను పడిపోయినా ఆపకుండా బస్సును అలాగే ముందుకు



తీసుకుపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను కిందపడి గాయాల పాలైతే పరిస్థితి ఏంటని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. దిగాల్సిన వాళ్లు దిగి, ఎక్కాల్సిన వాళ్లు బస్సు ఎక్కేవరకు చూసుకోవాల్సిన బాధ్యత డ్రైవర్, కండక్టర్‌కు లేదా అని ఆమె నిలదీశారు. బస్సు కండక్టర్, డ్రైవర్ మాత్రం ఆ మహిళదే తప్పు అని వాదిస్తున్నారు. బస్సు కదిలిన తర్వాత కిందకు దిగారని చెబుతున్నారు. రివర్స్‌లో తమనే కోప్పడుతోందని ఆరోపించారు. ప్రతి స్టాప్‌లో ఎంతో మంది ఎక్కుతుంటారు, దిగుతుంటారు. ప్రతి ఒక్కరినీ గమనించాలంటే సాధ్యమా అని వారు ప్రశ్నిస్తున్నారు. బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. టీడీఎస్ఆర్టీసీ కొత్తగా మెట్రో కాంబి టికెట్‌ను ప్రవేశపెట్టింది. సాధారణ బస్సు టికెట్ లేదా నెలవారీ పాస్ ఉన్నవారు రూ.20 అదనంగా చెల్లించి మెట్రో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే సౌలభ్యాన్ని తీసుకువచ్చింది.



## గుజరాత్ లో స్వల్ప భూకంపం..!

ఉత్తర గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో శనివారం తెల్లవారుజామున 3:35 గంటలకు రిక్టర్ స్కేల్‌పై 3.4 తీవ్రతతో స్వల్ప భూకంపం సంభవించింది. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సీస్మోలాజికల్ రీసెర్చ్ (ISR) ప్రకారం, ఈ భూకంపం వావ్ సమీపంలో 4.9 కిలోమీటర్ల లోతులో ఏర్పడింది. అధికారుల వివరాల ప్రకారం, ఈ భూకంపం కారణంగా ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం నమోదు కాలేదు. ఈ సంఘటన స్థానికంగా ఎలాంటి పెద్ద ఆందోళన కలిగించలేదని, పరిస్థితి సాధారణంగా ఉన్నట్లు తెలుస్తోంది. గుజరాత్ భూకంప అనుభవం ఉన్న ప్రాంతంగా పరిగణించబడుతుంది, ముఖ్యంగా కచ్ మరియు బనస్కాంత వంటి జిల్లాలు భూకంప కార్యకలాపాలకు సున్నితమైనవి. అయినప్పటికీ, ఈ భూకంపం తీవ్రత తక్కువగా ఉండటం వల్ల పెద్దగా ప్రభావం చూపలేదు. ISR ఈ ఘటనను నిశితంగా పరిశీలిస్తోంది, మరియు భవిష్యత్తులో ఏవైనా అదనపు వివరాలు లేదా హెచ్చరికలు అవసరమైతే వెల్లడించనుంది.

## గోవాలో తీవ్ర విషాదం..
## ఆరుగురు మృతి

శిర్గావ్‌లోని లయ్‌రయీ ఆలయంలో నిప్పులపై నడిచే ఆచారం. ఈక్రమంలో రద్దీఒక్కసారిగా ఎక్కువై అదుపుతప్పిన పరిస్థితి.ఈఘటనలో అక్కడికక్కడే ఆరుగురు ప్రాణాలు కోల్పోయినట్లుపోలీసులు వెల్లడి. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలింపు.జాతర దృష్ట్యా వచ్చే రద్దీని నియంత్రించేందుకు ఆలయ నిర్వాహకులు ఎలాంటి ఏర్పాట్లుచేయకపోవడం వల్లే దుర్ఘటన చోటుచేసుకుందని పోలీసుల అనుమానం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం. ఈక్రమంలో శనివారం ఉదయం నిప్పుల గుండం తొక్కే తంతు మొదలు కావడంతో పెద్దఎత్తున భక్తులు ఇందులో పాల్గొన్నారు. ఒక్కసారిగా భక్తురద్దీపెరగడంతో భక్తుల మధ్య తోపులాట జరిగింది. భక్తులు ఒకరినొకరు తోసుకుంటూ ముందుకు సాగే క్రమంలో తొక్కిసలాట జరిగిందిశ్రీలైరాయ్ ఆలయంలో వార్షిక జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భారీగా భక్తులు తరలి వచ్చారు. అయితే భక్తుల రద్దీని నియంత్రించేందుకు ఆలయ నిర్వహకులు ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టకపోవడంతోనే ప్రమాదం జరిగినట్టు పోలీసులు, స్థానికులు అనుమానిస్తున్నారు.




## ఢిల్లీలోని ఏపీ భవన్‌కు బాంబు బెదిరింపు

ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌కు శుక్రవారం రాత్రి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. ఆడిటోరియంలో బాంబు పెట్టామని, ఏపీ భవన్‌ను పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తి రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్‌కు మెయిల్ పంపారు. దాంతో ఆయన అప్రమత్తమై పోలీసులకు సమాచారమిచ్చారు. అందులో భాగంగా రాత్రి 8:30 కు ''పూలే'' సినిమా ప్రదర్శించారు. ఈ టైంలో బాంబు కాల్ రావడంతో అధికారులు అప్రమత్తపై జాగిలాలతో తనిఖీలు చేసి ఏమి లేదని తేల్చారు. అయితే పహల్గాం టెర్రరిస్టు ఎటాక్ తర్వాత దేశ రాజధాని ఢిల్లీ లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్, ఇండియా గేట్ కు కూత వేటు దూరంలో ఉన్న ఏపీ, తెలంగాణ భవన్ కు మెయిల్ రావడం భయభ్రాంతులకు దారితీసింది.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



## మంజు వారియర్‌కు చేదు అనుభవం

హీరోయిన్లు పబ్లిక్‌లోకి వస్తే వారి పరిస్థితి దారుణంగా ఉంటుంది. సందు దొరికితే తప్పుగా ప్రవర్తించే వారే ఎక్కువ. సెలెబ్రిటీలు బయటకు వస్తే ప్రస్తుతం పరిస్థితి కంట్రోల్‌లో ఉండటం లేదు. హీరోయిన్లను అయితే చుట్టు ముట్టేసి ఉక్కిరి బిక్కిరి చేసేస్తుంటారు. కొన్ని సార్లు ఆకతాయిలు హద్దులు మీరుతుంటారు. మొన్నా మధ్య ఇలానే గుంపులోంచి వెళ్తుంటే.. ఎవరో ఆకతాయిలు శ్రీలీలను చేయి పట్టి లాగారు. ఇక ఇలాంటి పిచ్చి ఘటనలెన్నో జరుగుతుంటాయి. తాజాగా మంజు వారియర్‌కి ఇలాంటి ఓ చేదు అనుభవం ఎదురైంది. ఆమె రీసెంట్‌గా ఓ షాపింగ్ మాల్‌కు వచ్చినట్టుంది. ప్రారంభోత్సవం అనంతరం తిరిగి వెళ్తుంటే కారు వద్ద మంజు వారియర్ కోసం అభిమానులు ఎగబడ్డారు. ఇక అందరికీ అభివాదం చేస్తూ, ఫోటోలు ఇస్తూ బిజీగా ఉంది మంజు వారియర్. అలాంటి టైంలో ఓ వ్యక్తి (అమ్మాయి, అబ్బాయి అన్నది క్లారిటీ లేదు) నడుముపై చేయి వేశారు. ఇక ఆ తరువాత అసభ్యకరంగా చేతులు ముందుకు తీసుకు వచ్చారు. ఇలా ఎంతలా ఆమెను ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్నా నవ్వుతూనే మంజు వారియర్ కనిపించింది.



### మోదీ.. నాకొక సూసైడ్ బాంబ్ ఇవ్వండి
## కర్ణాటక మంత్రి కామెంట్స్ వైరల్

పహల్గాంలో ఉగ్రవాదులు 26 మంది పర్యాటకులను దారుణంగా హతమార్చిన నాటి నుంచి భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది. పహల్గాం హంతకులను భారత ఆర్మీ ఇంకా పట్టుకోలేదనే అసంతృప్తి దేశ ప్రజల మనస్సులో రగులుతూనే ఉంది. ఇదే సమయంలో కర్ణాటక గృహనిర్మాణ, మైనారిటీ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ పొరుగు దేశంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పాక్ ఎల్లప్పుడూ భారతదేశానికి శత్రువేనని కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పడమే కాదు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా అనుమతిస్తే ఆత్మాహుతి బాంబుతో పాకిస్థాన్ తో పోరాడటానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు.కర్ణాటక మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, 'మేము భారతీయులం. మేము హిందుస్తానీలం. పాకిస్థాన్ కు మనతో ఎప్పుడూ ఎలాంటి సంబంధం లేదు. పాకిస్థాన్ ఎప్పుడూ మనకు శత్రుదేశమే... మోదీ, అమిత్ షా, కేంద్ర ప్రభుత్వం నన్ను అనుమతిస్తే నేను పాకిస్తాన్ వెళ్లి యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నాను. నాకొక ఆత్మాహుతి బాంబు ఇవ్వాలని ప్రధాని మోదీ, అమిత్ షాలను కోరుతున్నాను. దాన్ని నా శరీరానికి తగిలించుకుని పాకిస్థాన్ వెళ్లి వారిపై దాడి చేస్తా' అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం ఈ దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు పర్యాటకులను వారి మతం గురించి అడిగిన తర్వాతే కాల్చిచంపారు. ఈ విషాద ఘటన జరిగి దాదాపు 10 రోజుల దేశప్రజల మనసుల్లో రేగుతున్న మంటలు ఇంకా చల్లారలేదు. దాడి జరిగిన వెంటనే కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌పై తగిన చర్యలు తీసుకోవడం ప్రారంభించింది. దశాబ్దాల నాటి సింధు జల ఒప్పందాన్ని రద్దు చేసింది. పాకిస్థానీ పౌరులను భారతదేశం విడిచి వెళ్ళమని ఆదేశించింది. ఏ క్షణంలోనైనా ఇరు దేశాల మధ్య వివాదం తారాస్థాయికి చేరతాయనే చర్చలు అంతటా నడుస్తున్నాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు శాంతి కోసం విజ్ఞప్తి చేస్తున్నాయి. కానీ ఈ ఉగ్రవాద దాడికి భారత్ కచ్చితంగా స్పందిస్తుందని ఇది వరకే కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

### భారత్‌లో పాక్ సమాచార
## మంత్రి ఎక్స్ ఖాతా బ్లాక్



పెహల్‌గామ్ ఉగ్రదాడితో పొరుగుదేశం పాకిస్థాన్‌పై భారత్ ఆంక్షలు కొనసాగిస్తోంది. ఇప్పటికే ఆ దేశానికి చెందిన పలువురు ట్విట్టర్ అకౌంట్లు, పలు యూట్యూబ్ ఛానళ్లపై బ్యాన్ విధించిన విషయం తెలిసిందే. తాజాగా ఆ దేశ సమాచార శాఖ మంత్రి అతుల్లా తరార్ ఎక్స్ అకౌంట్‌ను భారత్‌లో నిలిపివేసింది. భారత్‌పై అతుల్లా తరార్ ఇటీవలే కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. పాకిస్థాన్‌పై భారతదేశం యుద్ధం చేయబోతుందంటూ వ్యాఖ్యానించారు. గత నెల 30వ తేదీన అర్ధరాత్రి 2 గంటల సమయంలో ఆయన ప్రెస్ మీట్‌పెట్టి మాట్లాడారు. రాబోయే 24-36 గంటల్లో పాకిస్థాన్‌పై భారతదేశం దాడి చేస్తుందని.. సైనిక చర్యకు ప్రణాళిక రూపొందించినట్లుగా విశ్వసనీయ సమాచారం ఉందని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలోనే చట్టపరమైన కారణాల వల్ల ఆయన సోషల్ మీడియా ఖాతాను బ్లాక్ చేసినట్లు తెలుస్తోంది. గత నెల 22న పెహల్‌గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌పై దౌత్యపరమైన కఠిన చర్యలను అమలు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే ఇస్లామాబాద్‌పై పలు ఆంక్షలను విధించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పెహల్‌గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ ప్రభుత్వ అధికారిక ఎక్స్ అకౌంట్‌ను యాక్సెస్ చేయకుండా నిలిపివేసింది. పలువురు పాకిస్థాన్ జర్నలిస్టులకు చెందిన ఎక్స్ ఖాతాలను కూడా నిషేధించినట్లు తెలిసింది.

## కొలనులో ఉన్న మొసలి వద్దకు వెళ్లి మరీ సెల్ఫీకి ప్రయత్నం

ఫిలిప్పీన్స్‌లో తాజాగా షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. కదలకుండా ఉన్న మొసలిని గుర్తించలేక సెల్ఫీకి ప్రయత్నించిన ఓ టూరిస్టుపై అది దాడి చేయడంతో అతడు తీవ్ర గాయాలపాలయ్యాడు. కబుబ్ మాంగ్రూవ్ పార్క్‌లో ఇటీవల ఈ ఘటన వెలుగు చూసింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. స్థానిక మీడియా కథనాల ప్రకారం, యువకుడు ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు ఆ నేషనల్ పార్కుకు వచ్చాడు. అక్కడి ఓ కొలనులో అతడికి మొసలి లాంటి ఆకారం నీళ్లల్లో అచేతనంగా కనిపించింది. అయితే, అది పర్యాటకులను ఆకర్షించేందుకు నీళ్లల్లో ఏర్పాటు చేసిన విగ్రహం అని అతడు భావించాడు. కొలనులోకి దిగి సెల్ఫీకి ట్రై చేశాడు. అతడు ఫొటో దిగుతుండగా మొసలి ఒక్కసారిగా యువకుడిపై దాడి చేసింది. నోటితో అతడిని పట్టి నీళ్లల్లోకి లాగేందుకు ప్రయత్నించింది. దాదాపు 15 అడుగుల పొడవున్న మొసలి దాడి చేయడంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. చుట్టూ ఉన్న వారు ఈ దారుణ దృశ్యాన్ని చూసి షాకైపోయారు. చేష్టలుడిగి చూస్తుండిపోయారు. పర్యాటకుల హాహాకారాలతో అప్రమత్తమైన పార్కు సిబ్బంది దాదాపు అరగంట సేపు మొసలితో పోరాడిని యువకుడిని రక్షించ గలిగారు. బాధిత యువకుడికి తీవ్ర గాయాలైనప్పటికీ ప్రాణాపాయం తప్పిందని వైద్యులు చెప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.




## ఎయిర్ ఇండియా సేవలపై సుప్రియా సూలే అసహనం

దేశీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాపై ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే మరోసారి అసహనం వ్యక్తం చేశారు. ఎయిర్ ఇండియా విమానాలు సమయానికి రావట్లేదని ఇటీవలే ఆమె ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి అలాంటి పరిస్థితే ఎదురైంది. శుక్రవారం రాత్రి తాను ప్రయాణించాల్సిన విమానం దాదాపు గంటకుపైగా ఆలస్యమైనట్లు తెలిపింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. 'ఎయిర్ ఇండియా విమానం మరోసారి ఆలస్యమైంది. రాత్రి 10:30 గంటలకు విమానం రావాల్సి ఉంది. అయితే గంట ఆలస్యమైంది (11:30 గంటలకు). ఆ తర్వాత రాత్రి 11:45 గంటలకు వచ్చింది. ఎప్పుడో ఒకసారి ఇలా జరగడం లేదు. ప్రతీసారీ ఇలానే విమానాలు ఆలస్యమవుతున్నాయి. ఈ కారణంగా ప్రయాణం చాలా ఇబ్బందికరంగా మారుతోంది. విమానాలు తరచూ ఆలస్యంగా వస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు' అంటూ ఎక్స్‌లో రాసుకొచ్చింది. విమానాలు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలంటూ కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుకు ఈ పోస్టిన ట్యాగ్ చేసింది. అయితే, విమాన వివరాలను మాత్రం సుప్రియా సూలే వెల్లడించలేదు. కాగా గతంలో కూడా ఎయిర్ ఇండియా సేవలపై సుప్రియా సూలే తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఎయిర్ ఇండియా విమానాలు సమయానికి (Flight Delay) రావట్లేదని ఆమె ఆరోపించారు. తాను గంటలకుపైగా వేచి ఉండాల్సి వచ్చిందంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ఎయిర్ ఇండియా విమానాలు నిరంతరం ఆలస్యం అవుతున్నాయి. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. మేం ప్రీమియం ఛార్జీలు చెల్లిస్తాము.. అయినప్పటికీ విమానాలు సమయానికి రావు. ఆలస్యం కారణంగా పిల్లలు, సీనియర్ సిటిజన్స్, నిపుణులు ఇలా ఎంతో మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేను ఎయిర్ ఇండియా సంస్థకు చెందిన AI0508 విమానంలో ప్రయాణించా. దీని కోసం గంట 19 నిమిషాలు వేచి చూడాల్సి వచ్చింది. ఇలాంటి జాప్యాలు పునరావృతం కాకుండా ఆయా సంస్థలు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి. విమానయాన సంస్థలు జవాబుదారీతనంతో వ్యవహరించేలా కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి చర్యలు తీసుకోవాలి' అని ఆమె ఎక్స్ పోస్ట్‌లో రాసుకొచ్చారు.

## మ్యూజిక్ కన్సర్ట్‌లో భాష వివాదం..



ప్రముఖ బాలీవుడ్ గాయకుడు సోను నిగమ్ ప్రస్తుతం భాష వివాదంలో చిక్కుకున్నాడు. ఇటీవల బెంగళూరులో జరిగిన ఒక మ్యూజిక్ కన్సర్ట్‌లో సోన్ నిగమ్ కన్నడ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడారని ఆరోపిస్తూ ఆయనపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కన్నడ భాషకి చెందిన కర్ణాటక రక్షణ వేదిక అనే సంస్థ ఈ ఫిర్యాదును అవలహళ్లి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసింది. ఫిర్యాదులో పేర్కొన్న ప్రకారం, ఏప్రిల్ 25-26 తేదీల్లో ఈస్ట్ పాయింట్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో జరిగిన ఒక మ్యూజికల్ కన్సర్ట్‌లో ఒక విద్యార్థి కన్నడ పాట పాడమని సోన్ నిగమ్‌ని కోరగా, సోను నిగమ్ స్పందిస్తూ ''కన్నడ, కన్నడ, కన్నడ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇలాంటి భావజాలంతోనే కదా పహల్గామ్‌లో ఉగ్రదాడి జరిగింది అని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన విషయాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలు కన్నడ ప్రజలు మనోభావాలను తీవ్రంగా గాయపరిచాయని, కర్ణాటకలోని వివిధ భాషా సమూహాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. కన్నడలో పాట పాడలని అడిగిన ఒక సాధారణ అభ్యర్థనను ఉగ్రవాద చర్యతో ముడిపెట్టడం ద్వారా సోను నిగమ్ కన్నడ సమాజాన్ని అవమానించారని, వారి సాంస్కృతిక గర్వాన్ని, భాషా గుర్తింపును హింస, అసహనంతో పోల్చారని ఫిర్యాదులో ఆరోపించారు.



## పాపం పూజా హెగ్డే

పూజా హెగ్డే.. కొన్నాళ్లపాటు టాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా రాణించింది. మహేష్ బాబు, ప్రభాస్, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్ చరణ్, నాగ చైతన్య.. ఇలా దాదాపు స్టార్ హీరోలందరి సరసన నటించింది. అయితే ఇటీవల కాలంలో అమ్మడికి ఏదీ కలిసి రావడం లేదు. వరుసగా అర డజను పరాజయాలు పలకరించడంతో ఆమె కెరీర్ ప్రశ్నార్థకంగా మారింది. దీంతో ఈసారి ఎలాగైనా సక్సెస్ అందుకోవాలని ప్రయత్నించిన పూజాకి మళ్ళీ నిరాశే ఎదురైంది. బుట్టబొమ్మ పూజా హెగ్డేకి ఇటీవల కాలంలో ఏదీ పెద్దగా కలిసి రావడం లేదు. ఎన్నో ఆశలు పెట్టుకున్న సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొడుతున్నాయి. తెలుగులో అవకాశాలు కరువైనా.. తమిళం, హిందీ భాషల్లో ఆఫర్స్ వస్తున్నాయిలే అనుకుంటే.. అక్కడా వరుస పరాజయాలు పలకరిస్తున్నాయి. పెద్ద స్టార్ హీరో పక్కన నటించినా హిట్టు మాత్రం దక్కడం లేదు. వరుసగా అర డజను డిజాస్టర్లతో ఢీలా పడ్డ పూజాకి ఇప్పుడు మరో ఫ్లాప్ ఎదురైంది.పూజా హెగ్డే సక్సెస్ రుచి చూసి మూడున్నరేళ్లు దాటిపోయింది. చివరగా 2021 డిసెంబర్ లో 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' మూవీతో హిట్టు అందుకుంది. ఆ తర్వాత ప్రభాస్ తో చేసిన 'రాధే శ్యామ్' సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా మారింది. విజయ్ తో కలిసి చేసిన 'బీస్ట్' మూవీ నిరాశ పరచగా.. రామ్ చరణ్ కు జోడీగా నటించిన 'ఆచార్య' చిత్రం అల్ట్రా డిజాస్టర్ గా నిలిచింది. తెలుగు, తమిళ భాషల్లో ఫ్లాపులు రావడంతో హిందీపై బోలెడన్ని ఆశలు పెట్టుకుంది.